# ఇలపై ఇంద్రధనుస్సు

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న దుర్గం చెరువును సీక్రెట్ లేక్ అంటారు. కదా.. అలాగే ప్రపంచానికి పెద్దగా పరిచయం లేని రహస్య నీటి మడుగులివి. ఆండీస్ పర్వత శ్రేణికి పశ్చిమాన అటకామా ఎడారి ఉంది. ఇక్కడి బాల్టినాచే ప్రాంతంలో అనేక నీటి మడుగులు కనిపిస్తాయి. భారీ ఉల్కలు భూమిని ఢీకొట్టడం వల్ల ఇవి ఏర్పడ్డాయి. ఉప్పు ఎడారిలోని ఈ కుంటల్లో నీళ్లు కూడా ఉప్పగానే ఉంటాయి. ఏ జీవరాశీ పెరగకపోవడం వల్ల స్వచ్ఛజలంతో కనువిందు చేస్తాయి. పైనున్న ఆకాశాన్ని, చుట్టూ ఉన్న పర్వతాల్నీ ప్రతిబింబిస్తూ ఇలపై ఇంద్రధనుస్సును ఆవిష్కరించిన ఈ కొలను ఎంత ముచ్చటగా ఉందో కదా! ఇలాంటి మడుగులు ఇక్కడ ఎన్నెన్నో ఉన్నాయి!

